# పెట్టి పుట్టని సుబ్బి

(కథానిక)

పట్టణమంతా నిశ్శబ్దంగావుంది. ఆ పట్టణాన్ని ఆనుకొని వున్న ఫ్యాక్టరీ కూలీల పల్లె కూడా శబ్దరహితంగా వుంది. ఇలకోడెల గింగురు కూతలు తప్ప మరే శబ్దం వినిపించటం లేదు. అది అందరూ ఒడలు మరచి నిద్రపోయే సమయం. అర్థరాత్రి వరకు నిద్ర పట్టని ముసలి వాళ్ళకు కూడా నిద్ర పట్టే సమయమది. ఆ నిశ్శబ్దాన్ని ధనవంతుల గోడ గడియారాలు విక్షుబ్ధం చేయడం ప్రారంభించాయి. మూడు గంటలైంది. ధనవంతుల కొగంటలు వినుపించనే లేదు. పూరిగుడిసెలలోని కోడిపుంజులు కూయ సాగాయి. కోడికూతలు వినగానే పూరి గుడిసెలలోని బీద కార్మికులంతా బలవంతంగా నిద్ర దేవతను పారద్రోలుతున్నారు.

పగల్లా పనిచేసి అలసి వచ్చిన సుబ్బికి మత్తుగా నిదుర పట్టడంవల్ల తొలికోడి కూత వినిపించలేదు. మలికోడి కూత వినిపించగానే లేచింది కంగారుగా. కండ్లు నులుముకొంటూ వాకిట్లోకి వచ్చి చూసేసరికి ఆకాశంలో నక్షత్రాలు పలుచబడ్డాయి. ఆమె కంగారు అధికమైంది. తెల్లవారకముందే రామంగారి యింటికి వెళ్ళి ప్రహరీలోని ఆవరణ అంతా ఊడ్చి ముగ్గులు పెట్టి నీళ్లు తెచ్చి వుంచాలి. ఏ మాత్రం ఆలస్యమైనా సుభద్రమ్మగారి ముందు బ్రతకలేరు. "త్వరగా వెళ్ళాలి, వెళ్ళకపోతే సుభద్రమ్మగారి తిట్లులు పడలేవు" అనే శబ్దం ఎక్కడినుంచో వినిపించింది. ముందుగా రామం గారి యింటికి వెళ్ళి వారి పనులు ముందు చేస్తే బాగుంటుంది అనుకొంది. కాని ఆ పనులకు అంతు వుందా? కాలు కదుపనిస్తారా? సాయంత్రం ఏడుగంటల వరకు ఏదో పని వుంటుంది. ఊపిరి పీల్చుకోవటానికి కూడా తీరిక వుండదు. ఈ వేళకు ఏదో విధంగా నచ్చజెప్పి నీళ్లిచ్చి వంట చేసుకోవటానికి ఇంటికి రావచ్చు ననుకొంది. ఇంతలో భర్త వెంకయ్యలేచి, "ఇంకా పొయ్యికి్కించలేదేం చప్పున వండితే అబ్బాయి పేకటేకు కెల్తాడు" అన్నాడు. భర్త మాట వినగానే సుబ్బిలోపలికి వచ్చింది. ఆమెకు ఏమీ తోచడంలేదు. సందిగ్ధావస్థలో చిక్కుకు పోయింది.

భర్త ముసలివాడు. చీకటితోనే చద్దిఅన్నం మూట కట్టుకొని బస్తీకి కావిడ తీసుకొని వెళ్ళి పోతాడు. రంగారావుకు చద్ది అన్నం తినే అభ్యాసంలేదు. ఫ్యాక్టరీ మూడుమైళ్ళ దూరం వుండడంచేత ఉదయాన్నే వంట చేయించుకొని వెళ్ళిపోతాడు. మళ్ళీ సాయంత్రమే యింటికి వస్తాడు. కొడుకు వచ్చిన కొంత సేపటికి వెంకయ్య కూడా వచ్చి పగల్లా చేసిన బడలిక చేత చాపమీద కూలిపోతాడు. ఆ తరువాత సుబ్బి వచ్చి వంట చేసేవరకు అందరూ ఆవులిస్తూ కూర్చోవలసిందే. రంగారావు కాక మరి ముగ్గురు ఆడపిల్లలు ఇద్దరుమగపిల్లలూవున్నారు, వారు కూడా రెండు పూటలే భోంచేస్తారు. అందులో చిన్న పిల్లవాడు ఏడుస్తూంటే పెద్ద పిల్ల చంకన వేసుకొని బుజ్జగిస్తూ వుంటుంది. ఇది వారి నిత్య జీవిత గాథ. వంట చెయ్యకుండా చంటి పిల్లలను విడిచి పెట్టి సుబ్బి ఎలా వెళ్ళగలుగుతుంది? చివరకు ఏదో విధంగా బియ్యం వారిస్తే ఆ వారుపు నీళ్ళతోనైనా తింటారనే వుద్దేశ్యంతో వంట చెయ్యాలనే నిశ్చయానికివచ్చింది. వెంటనే కట్టెలు తడుముకొంది. కట్టెలు కనుపించలేదు, "నిన్ననే కట్టెలు లేకపోతే త్రోవలో వున్న చెరుకు తుక్కు తెచ్చి మంట పెట్టేగా" అని జ్ఞాపకమొచ్చింది. పాపం ఏమిచేస్తుంది. ఏమీ తోచ లేదు. "భగవంతుడు మాబోటి వాళ్ళనే కష్ట పెడతాడు కాబోలు"ననుకొని ఆలోచింప సాగింది. నడికట్టుమీద నక్షత్రాలు కనుపించాయి. ఈ పూటకు రెండు తాటాకులతో వంట చేస్తే తరువాత చూచుకోవచ్చుననుకొంది.

ఈశ్వరగలాల్

వెంటనే చూరు ఆకులు రెండుసార్లాగింది. "ఏమి టది" అని వెంకయ్య ప్రశ్నించాడు. "ఏమీ లేద"ని వెంటనే పొయ్యి దగ్గరకు వచ్చింది. నిప్పుపెట్టె లేదు. రెండు రేకులు త్రుంచి పక్కయింటికి వెళ్ళి వెలిగించి తీసుక వచ్చింది. తాటాకుల మంట దట్టంగా తగలటంచేత కొద్ది సేపటిలోనే యెసరు కాగింది. బియ్యంపోయాలి కుండలో. అందరికీ సరిపడే బియ్యంలేవు. ఏమి చేస్తుంది పాపం! ఆ కొద్ది బియ్యమే వంట చేసి రామంగారి యింటికి వెళ్ళిపోయింది. వంట అయిన తర్వాత కుండ చూచి రంగారావు నిశ్చేష్టుడైపోయాడు. తండ్రికి ఈమాట తెలిస్తే చద్ది అన్నంకూడా మూట కట్టుకోకుండా వెళ్ళి పోతాడనే ఉద్దేశ్యంతో తండ్రికి తెలియకుండ అతనికి చద్ది అన్నం మూట కట్టి పంపిన తరువాత తాను అన్నము తీసుకోనకుండా ఫ్యాక్టరీకి వెళ్ళిపోయాడు. ఆ కుండలో ఎంత అన్నం వుందో ఎవరికి తెలుస్తుంది? ఆ కొద్ది అన్నమే సర్దుకొని పిల్లలు తిన్నారు. అపూట భోజనం చేయని కారణంగా రంగారావుకు క్షుద్బాధకు లోనుకావలసి వచ్చింది. ఆవేళ కొంచెం ఆలస్యంగా వెళ్ళడం చేత సుభద్రమ్మ గర్జనలకు సుబ్బి ఏ విధంగా గడగడలాడిందో ఎవరికి తెలుస్తుంది?

రామం ధనవంతుడు, సామ్యవాది కూడా. ఉపన్యసించడంలో మంచి నేర్పరి. తాతలు గడించిన సొమ్ము ఏమాత్రమూ తరుగకుండా వృద్ధి పరచుకొంటూ సామ్యవాదిగా గౌరవంపొందాడు. అతనొక దేశ సేవకుడుగా పేరు పొందాడు. అనేక సభలకు అధ్యక్షత వహించాడు. అతనధ్యక్షత వహించిన ప్రతి సభ కూడా అధిక జన సముదాయంతో జయప్రదంగా జరిగేది. అతని ఉపన్యాసం విని బీదవాళ్ళంతా ముగ్ధులై పోయేవారు. కాని ఎందు చేతనో అతను ఫ్యాక్టరీ కట్టినప్పటినుంచి, అతని వుపన్యాసాలు బీదవాళ్ళనంత ఆకర్షించలేక పోతున్నాయి.

వేదికలపై ఉపన్యాసాలిచ్చే మహానుభావులనేకమంది వున్నారు. కాని వారు చెప్పిన మాటలు వారే అనుసరించలేక పోతున్నారు. మన రామంగారు కూడా అటువంటి ఉపన్యాసకుడే. ఫ్యాక్టరీకూలీలు కూలిచాలక హెచ్చించమని ప్రార్థిస్తుంటే వినుపించుకోనేవాడు కాదు. అర్థ ఆకలితో అలమటించే కూలీలు ఎంతకాలం పనిచేయగలరు? వారిలో క్షుద్బాధతోపాటు, ఉద్రేకం కూడా హెచ్చింది.

రంగారావు ఫ్యాక్టరీ కూలీలలో అందరికంటే కొంచెం తెలివి తేటలు గలవాడు, శాంత స్వభావం కలవాడు కూడా. శాంతి పూర్వకంగా సమ్మె చేయాలని అందరికీ ఉద్బోధించాడు. రంగారావు మంచి స్వభావం కలవాడు గనుక అతనిమాట కూలీలంతా అంగీకరించవలసి వచ్చింది. ఫ్యాక్టరీ యజమానికి తమకూ ఒడంబడిక జరిగే వరకూ ఎవరూ పనిలోనికి వెళ్ళరాదని నిశ్చయించుకొన్నారు. ఈ విషయం తెలియగానే, రామం సుబ్బిని మాన్పించి కొత్త మనిషిని నిర్ణయించుకొన్నాడు. సమ్మె చేయటం వలన రంగారావుకు రావలసిన జీతం రాలేదు. సుబ్బికి ఎక్కడాపని లేదు. పనికిపిలిస్తే రామంతో విరోధం తెచ్చుకోవాలని ఆమెకు యెవ్వరూ పని చెప్పడంలేదు. సమ్మె చేసి వ్యతిరేక ప్రదర్శనం జరపటంచేత అనేకమంది కూలీలు అరెస్టయ్యారు. పోలీసు కాల్పులు జరిగాయి. కూలీల పూరి గుడిసెలన్నీ తమ యజమానులకు సంభవించిన ఆపత్తులు పంచుకొంటున్నవి. ఆ గుడిసెలలోని ముదుసలులు దుఃఖిస్తున్నారు. వారితోపాటు సుబ్బి, వెంకయ్య పంతులు కూడా దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

నాలుగు రోజులవరకూ ఎవ్వరూ పనిలోకి వెళ్ళలేదు. అయినప్పటికీ రామం ఏమాత్రమూ చలించలేదు. "ఎన్ని రోజులు సమ్మెచేస్తారో చూద్దాం. వాళ్ళకీ ఫ్యాక్టరీ తప్ప గత్యంతరం లేదుకదా" అనుకొన్నాడు. ఆరు రోజులు గడచినా ఒక్క కూలీ అయినా పనిలో చేరలేదు. ఫ్యాక్టరీ మూయబడింది, ఆదాయం తగ్గిపోయింది. ఏదో విధంగా యుక్తిపన్ని తియ్యని మాటలతో వాళ్ళను పనిలోకి రప్పించి, తన ఆదాయాన్ని రాబట్టుకోవాలనుకొన్నాడు. కూలీలనందరిని సమావేశపరచి "మీ రిప్పుడు పనిలో చేరినట్లయితే తరువాత మీ కోర్కెలెంత సమంజసమైనవో ఆలోచించి అంగీకరిస్తాన"ని తన ఉపన్యాస చాతుర్యంతో వారిని సమాధానపరచాడు. అరెస్టయిన కూలీలను విడిపించ



"రాగ్ రంగ్" అనే హిందీ చిత్రంలో అభినేత్రి గీతాబాలీ

బడ్డారు. వారితోపాటు రంగారావు కూడా పనిలో చేరాడు. కాని సుబ్బికిమాత్రం ఇంత వరకూ ఎక్కడా పని దొరకలేదు. ఫ్యాక్టరీ కూలీల కూలికూడా హెచ్చించబడలేదు. సుబ్బి కుటుంబమింకా విలపిస్తూనే వుంది. ఆమె జీర్ణ కుటీరమింకా శిథిలమైపోతూనే వుంది.

సుబ్బి, పాపం దిగులుగా గుమ్మంలోనే కూర్చొంటుంది. రెండు రోజులనుంచి సరిగా భోజనం చేయటంలేదు. ఒడిలో చంటిపిల్లవాణ్ణి కూర్చోబెట్టుకొని దీనంగా చూస్తూంది. సుభద్రమ్మను ఒక్కసారి చూడాలని మనసు కలిగింది. ఎందుకో ఆమె కండ్లనుంచి నీటిబొట్లు రాలసాగాయి. ఆ కన్నీటి బొట్లు తలమీద రాలడంచేత ఒడిలోవున్న పిల్లవాడు తల్లివంక చూశాడు. ఆమె అశ్రుపూరిత వదనాన్ని చూడగానే ఆ పిల్లవాడికి కూడా గోచరం కాని దుఃఖం కలిగింది. తల్లిని పలుకరించాలనుకొన్నాడు. కాని పెదవులు విడలేదు. తదేక దృష్టితో తల్లివంక చూడటం ప్రారంభించాడు. పిల్లవాణ్ణి చూసింది సుబ్బి. ఆమె హృదయం యెందుచేతనో, నొచ్చుకొంది. ఒక్కసారి పక్కున నవ్వి నిలబడి పిల్లవాణ్ణి చంకన వేసుకొని రామంగారి యింటికి బయలుదేరింది. చంకలోవున్న పిల్లవాడు కండ్లు తుడుచుకొంటూ "ఎక్కడికి?" అని ప్రశ్నించాడు. "నీకు మంచిమంచి మేడలు చూపెడతా"నని సమాధానం చెప్పింది. వాడు వూరుకొన్నాడు. సుబ్బి పట్టణంలోకి వచ్చింది. పిల్లవాడికి రంగురంగుల మేడలు చూపిస్తూ నడుస్తోంది. మోటార్లు, సైకిళ్లు, గుర్రపుబండ్లు, రిక్షాలు, మొదలైనవాటిని ఏదో వింతగా, ఆశ్చర్యంగా చూస్తున్నాడు పిల్లవాడు. తారురోడ్డుమీద ఒక పిల్లవాడు సరదాగా మూడు చక్రాల సైకిలు తొక్కుకొని పోతున్నాడు. ఆ కుర్రవాణ్ణి చూడగానే తనకు కూడా అలాంటది కొనమని పట్టుపట్టాడు. అతన్ని ఏదో విధంగా మరపించాలని "అదుగో చూడు, మిఠాయ్ దుకాణా లెన్నున్నాయో" అని దుకాణాలు చూపించింది. అక్కడితో సైకిలు మాట మర్చిపోయాడు, మిఠాయి కొనమని పేచీపెట్టాడు. "మనం బీదోళ్ళం. మనకు డబ్బు లెక్కణ్ణుంచొస్తాయ్? చూచిందల్లా కావాలంటే ఎలాగ" అని పిల్లవాణ్ణి బుజ్జగింపసాగింది సుబ్బి. ఆ దుకాణందగ్గరే ఒక ధనవంతుడు మిఠాయి తీసు

కొని, ఒక వుండ తన చిటికెన వ్రేలు పట్టుకొని వున్న కుర్రవాడి కిచ్చి, మిగతా మిఠాయి సంచిలో వేసుకొంటున్నాడు. ఆ దృశ్యం చూడగానే సుబ్బి చంకనవున్న పిల్లవాడు దబ్బున క్రిందకు ఉరికాడు. "అదిగో, ఆ సంచిలో వున్నాది మిఠాయి కొంచెం పెట్టమని అడగవా అమ్మా" అని తల్లివంక దీనంగా చూచాడు. ఆమె మనస్సు నీరైపోయింది. "పోనీ అడుగాదామ"ని త్వరత్వరగా రెండడుగులు వేసి "పిల్లోడికి రెండు పలుకులెయ్యి నాయనా" అని శ్రీమంతుని వైపు దీనంగా చేతులు చాచింది. "ఏమిటి, మీదమీదకు వస్తున్నావ్. నీగురించే కొన్నా రనుకొన్నావా? వెళ్లు" అని విదిలించుకొంటూ వెళ్ళిపోయాడా నిర్దయుడు. సుబ్బి నిశ్చేష్టురాలై నిలబడిపోయింది. పిల్లవాడు మాత్రం వాళ్ళను విడిచి పెట్టలేదు. "అబ్బాయ్! అబ్బాయ్! నాకు కొంచెం పెట్టవా?" అంటూ ఆ పిల్లవాడి వెంట పడ్డాడు. "అబ్బా, ఎంతాశ, మా నాన్న కొన్నాడు. నేను తింటున్నాను. ఎల్లు, మీ యమ్మని కొనమను" అన్నాడు శ్రీమంతుని బిడ్డ.

"డబ్బుల్లేవు."

"లేకపోతే నే నెడతా ననుకొన్నావా?"

"పెట్టవా?"

అయిపోయిందని ఒక్కసారే మిగిలివున్న ముక్క నోట్లో వేసుకొన్నాడు. సుబ్బిగాడుకు నిర్ఘాంతపోయాడు. అతని ఆశ నిరాశ అయింది. "రా అమ్మా" అని సుబ్బి కేకవేసింది. "ఛో" అని మిఠాయి తీసుకవెళ్ళే శ్రీమంతుడు గదురుకొన్నాడు. నిరాశతో పిల్లవాడు తల్లిదగ్గరకు చేరుకొన్నాడు. సుబ్బి అతనిని చంకవేసుకొని రామంగారి మేడదగ్గరకు చేరుకొంది. ప్రహరీ తలుపులు తీసుకొని లోపలికి వెళ్లింది. ఆమె కాళ్లు ఎందుచేతనో తడబడుతున్నాయి. ఎవరూ కనుపించలేదు. "ఏమని పిలవనా, ఎందుకొచ్చావు అంటే ఏమని చెప్పాలా" అని ఆలోచించింది. ఏమీ తోచలేదు. చివరకు ధైర్యం తెచ్చుకొని "సుభద్రమ్మగారూ" అని పిలిచింది. యెవరూ పలకలేదు. మళ్ళీ రెండవసారి పిలిచింది. ఆ కేకకు సుభద్రమ్మ పలికింది. సుబ్బి గుండెలు కొట్టుకోవటం ప్రారంభించాయి. "ఎవరు?" అంటూ సుభద్రమ్మ సింహద్వారం తెరిచింది. సుబ్బిని చూడగానే ఆమె చకితురాలై నిలబడిపోయింది. సుబ్బికూడా అదేవిధంగా సుభద్రమ్మ వంక చూడసాగింది. ఆమె కండ్లనుంచి నీటి బొట్టులు బొటబొట రాలసాగాయి. చంకనున్న పిల్లవాడు ఇద్దరివంక చూస్తున్నాడు. సుబ్బి కళ్ళనుంచి ఇంకా నీటి బొట్టులు వర్షిస్తూనే వున్నవి. సుభద్రమ్మ హృదయం కరిగిపోయింది. తన దుఃఖం ఆపుకోలేక "ఎన్నాళ్ళకు కనిపించావమ్మా" అని, సుబ్బి బొటబొట కారుతున్న అశ్రుధారలు తన చింపిరి పవిట చెరుగుతో తుడుచుకొంది. "కళ్ళ నీళ్ళు తుడుచుకో, నువ్వింత విశ్వాసమైనదానివనుకోలేను. నీవు వెళ్ళినప్పటినుంచి నాకదో విధంగా వుంది. వికికి సరైన వేళకు కాఫీకూడా దొరకడం లేదు. రా, లోపలికి" అని సుబ్బి చెయ్యిపట్టుకొని లోపలికి తీసుక వెళ్ళింది సుభద్రమ్మ.

లోపలికి వెళ్ళి కూర్చున్నారు. "సంచి నిండా వుంది మిఠాయి. ఒక్క ముక్కయినా పెట్టకుండా ఎల్లిపోయాడు" అని పిల్లవాడు, సుబ్బివంక చూచాడు. ఆ మాట వినగానే సుభద్రమ్మ గదిలోకి వెళ్ళి ఒక మిఠాయి వుండ తెచ్చి పిల్లవాడి చేతులో పెట్టింది. వాడు పరమానంద భరితుడయాడు. పిల్లలు లేకపోవటం చేత ఆ పిల్లవాని నవ్వు ముఖం చూడగానే సుభద్రమ్మకు యెంతో ఆనందం కలిగింది. "ఈ మేడపైన ఇంకొక అంతస్తు కట్టించటానికి ఆలోచిస్తున్నా"రని సుబ్బితో నవ్వుతూ చెప్పింది. "అందరూ మేడమీద ఇంకా మేడ కట్టుకుంటున్నారు, మన కింకా ఇల్లే లేదు. ఆ రోజు కారోజు చిల్లులడతన్నాయ్" అని సుబ్బి వంక చూచాడు పిల్లవాడు. సుభద్రమ్మ నవ్వుకొంది. సుబ్బి మాట్లాడలేదు.

---

నీతివాదం అనేది తరుచు మనం ద్వేషించే వ్యక్తులపట్ల చూపించే వైఖరి మాత్రమే —ఆస్కార్ వైల్డ్.